సాఫీగా భద్రకాళీ చెరువు ఖాళీ!

నేటి నుంచి నీటి తొలగింపు.. పనులు పర్యవేక్షించిన కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ : భద్రకాళీ చెరువు మత్తడి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు

వరంగల్/హసన్‌పర్తి, నవంబర్ 7 : భద్రకాళీ చెరువు పూడికతీత పనుల నేపథ్యంలో సాఫీగా చెరువులోని నీరు తొలగించేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. భద్రకాళీ చెరువు పూడికతీత పనుల ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం ఆమె కాపువాడ వద్ద ఉన్న చెరువు మత్తడి ప్రాంతం, ఎస్‌టీపీ కోసం రెడ్డిపురం జంక్షన్, నాగారం చెరువును గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రకాళీ చెరువు నీటి తొలగింపునకు సంబంధించిన అంశాలపై నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో ఆమె చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళీ చెరువు పూడికతో నిండిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన మంత్రుల సమీక్ష సమావేశంలో దీనిపై చర్చించినట్లు తెలిపారు. స్పందించిన మంత్రులు భద్రకాళీ చెరువు పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. పూడికతీత పనుల ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం నుంచి భద్రకాళీ చెరువు నీటి తొలగింపు ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. కాపువాడ వద్ద ఉన్న భద్రకాళీ చెరువు మత్తడి ద్వారా చెరువు నీటిని బయటకి పంపిస్తామని చెప్పారు. నగరంలోని నాలాల ద్వారా హసన్ పర్తి మండలం నాగారం పెద్ద చెరువుకు నీరు చేరుకుంటుందన్నారు. ఈ క్రమంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నీటి ప్రవాహం సాఫీగా సాగేలా నీటి పారుదల, మున్సిపల్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. చెరువులో నీటి తొలగింపు ప్రక్రియ ముగిసిన వెంటనే పూడికతీత పనులు ప్రారంభిస్తామని తెలిపారు. భద్రకాళీ చెరువులోకి బొందివాగు ప్రాంతం నుంచి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. మురుగునీటి శుద్ధి కోసం ఎస్‌టీపీ ప్రణాళికలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ ఈఈ సీతారాం, బల్దియా డీఈ సంతోష్‌బాబు, హసన్‌పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో కరుణాకర్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ రాజు, ఏవో అనురాధ, ఏపీఎం ప్రభాకర్, గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు దామెర రాజు, సెక్రటరీ ప్రశాంతి, సంతోష్ పాల్గొన్నారు.

'పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మించాలి'

వరంగల్, నవంబర్ 7 : ములుగు రోడ్డు ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో తవ్వకాల్లో బయటపడ్డ పెద్దమ్మతల్లి విగ్రహం ప్రాంతంలో ఆలయం నిర్మించాలని ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మార్క సునీల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారు బయట పడ్డ 712, 713 సర్వే నంబర్లలోని భూమి ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌కు చెందినదని, దీనిని కొంత మంది కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. కబ్జాను అడ్డుకునేందుకే అమ్మవారు వెలిశారన్నారు. పార్టీలకతీతంగా ఇక్కడ గుడి నిర్మించేందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో వీహెచ్‌పీ నగర విభాగ్ శ్రీరామ్ ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెలగందుల రాజు, సందీప్ రెడ్డి, భజరంగ్‌దళ్ నాయకులు కోల్లూరి అదిత్య సాయి, తీగల శోభ, అనురాధ, పల్లె రాధిక పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch I issue the following notice to general public. My client intends to grant to loan to title Ambala Prabhas, S/o. Raju, Age: 22 years, Occ: Agriculture, R/o. H.No. 1-133/1, Elkathurthy village and mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice other wise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the residential house with open place property bearing GP H.No. 1-18/30, to an extent of 308.00 Square yards equivalent to an extent of 257.52 Square meters, RCC plinth area 984.58 Square feets, within the boundaries

East: Open place of land owner
West: GP Road
North: House of Ambala Boyaz
South: House of Gangarapu Sampath
Is situated at Elkathurthy village and mandal of Hanamakonda dist
Date: 07-11-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch I issue the following notice to general public. My client intends to grant to loan to title Ullengadapu Sandya, W/o: Venkatesh, Age: 32 years, Occ: House hold, R/o. H.No. 1-70A1, Devunoor village Dharmasagar mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice other wise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the place and parcel of house number 1-70A1, Assessment No. 726, admeasuring 127.27 Square yards, RCC plinth area 382.53 Square feets, within the boundaries

North: 10'-00" feets wide Road
South: Open place of Ponnala Sarojana
East: Open place of Narlagiri Laxmi
West: 16'-00" feet wide Road
Is situated at Devunoor village Dharmasagar mandal of Hanamakonda dist
Date: 07-11-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

భువన్ యాప్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్,నవంబర్ 7 : భువన్ యాప్‌లో అసెస్‌మెంట్ల నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో భువన్ యాప్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి, ఇప్పటి వరకు ఎంత శాతం చేశారని ఇన్‌చార్జి సిటీప్లానర్‌ను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించాలి

పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియాకు ఆదాయం తీసుకువచ్చే ఆర్ఎస్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలనలో ఇతర శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలన్నారు. సమావేశంలో ఆదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌కుమార్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఏపీపీ శ్రీనివాస్‌రెడ్డి, టీపీఎస్ ఇర్షాద్, టీవో బిర్రు శ్రీనివాస్, ఈఈలు మహేందర్, సంతోష్‌బాబు పాల్గొన్నారు.

కాజీపేట : విష్ణుపురిలో ఇంటికి సర్వే స్టిక్కర్ అంటిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, చిత్రంలో మేయర్, కలెక్టర్



ఆత్మకూరు : పెద్దాపురంలో డోర్‌కు స్టిక్కర్ వేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఐనవోలు : పున్నేల్‌లో డోర్ స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో విద్యాలత

కుల గణనలో సమగ్ర వివరాలు ఇవ్వాలి

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- గట్లనర్సింగాపూర్‌లో ఇంటింటి సర్వే పరిశీలన



భీమదేవరపల్లి: కులగణన సర్వే పత్రాలను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, నవంబర్ 7 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనపై ఎన్యుమరేటర్స్‌కు ప్రజలు సమగ్ర వివరాలు ఇవ్వాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గురువారం మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. కులగణన ఇంటింటి సర్వేలో ఎన్యుమరేటర్స్ వేస్తున్న స్టిక్కరింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమగ్ర కులగణన ఇంటింటి సర్వేపై బీజేపీ స్టాండ్ ఏంటో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ప్రశ్నించారు. బుద్ధి, జ్ఞానం లేనోళ్లు రాహుల్ గాంధీ కులం ఏంటని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆయన కులం కావాలంటే దేశవ్యాప్తంగా కులగణన సర్వే చేపట్టాలని సూచించారు. అనంతరం పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కూరగాయలు అమ్ముతున్న మహిళలతో మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ తదితరులు ఉన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

కాజీపేట/న్యూశాయంపేట : సమగ్ర కుల గణనకు ప్రజలందరూ సహకరించాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. కాజీపేట చౌరస్తాలో సర్వేలో భాగంగా మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకాడేలతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో సుమారు 72,500 కుటుంబాలకు 527 మంది సర్వే అధికారులను నియమించినట్లు చెప్పారు. 62వ డివిజన్ విష్ణుపురిలోని ఇంటింటికి వెళ్లి సర్వే స్టికర్స్ అంటించారు. అలాగే, 31 డివిజన్ న్యూశాయంపేటలో సర్వేలో పాల్గొన్నారు. కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు శివ శంకర్, మోహన్‌రావు, గ్రేటర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, అదనపు కమిషనర్ జోన, తహసీల్దార్ బావ్‌సింగ్, ఆర్ఐ రజినీ పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం కోసం..

ఆత్మకూరు : అసమానతలు లేని సమాజమే లక్ష్యంగా సమగ్ర కుటుంబ, కుల గణన జరుగుతోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం పెద్దాపురంలో ఇంటింటా సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం డోర్‌కి స్టికర్స్ వేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో విమల, పంచాయతీ కార్యదర్శి రవి, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్టిక్కరింగ్‌ను పరిశీలించిన జడ్పీ సీఈవో

ఐనవోలు : మండలంలోని పున్నేల్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డోర్ స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని ఎంపీడీవో వెంకటేశ్వర్లుతో కలిసి జడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. ఈ మేరకు సర్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎన్యుమరేటర్స్‌కు వివరించారు. కాగా, మండలంలో సుమారు 16 వేల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేయగా, ప్రస్తుతం ఒక్కో ఎన్యుమరేటర్‌కు 50 స్టిక్కర్లు వరకు మాత్రమే ఇచ్చారు. డోర్ స్టిక్కర్లు కానీ, ఇప్పటి వరకు సర్వేకు సంబంధించిన ఫామ్స్ అందుబాటులోకి రాలేదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయంపై ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లును వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

కటకటాల్లోకి ఎస్సై !

నయీంనగర్, నవంబర్ 7 : కేయూ పోలీసు స్టేషన్‌లో ఇటీవల ఎస్సైగా పని చేసిన సత్పల్‌సింగ్ కటకటాల్లోకి వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. 2012 బ్యాచ్‌కు చెందిన ఆయన మొదటగా కమలాపూర్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి పోస్టింగ్‌లోనే అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయ్యారు. అనంతరం ములుగులో వీఆర్‌కు, హైదరాబాద్‌లోని డీజీపీ ఆఫీసుకు అటాచ్ అయినట్లు తెలిసింది. తర్వాత సీఐడీలో ఎస్సైగా చాలా కాలం విధులు నిర్వర్తించాడు. ఆ తర్వాత కేయూ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా 20 రోజులు మాత్రమే పని చేశాడు. ఆ తర్వాత హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. అయితే, సత్పల్ సింగ్ హైదరాబాద్‌లో సీఐడీలో పనిచేసే క్రమంలో భారీగా డబ్బులు తీసుకుని కంప్యూటర్‌లో ఓ కేసుకు సంబంధించిన డేటాను డిలీట్ చేసినట్లు తెలిసింది. దీంతో కేయూ నుంచి హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ అయిన తర్వాత ఈ కేసులో విచారణ చేపట్టగా అతడు దోషిగా తేలడంతో చర్లపల్లి జైలుకు తరలించినట్లు సమాచారం.

11న అప్రెంటిస్‌షిప్ మేళా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 7 : హనుమకొండలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో ఈ నెల 11న పీఎం నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జీ సక్రు ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలో ఐటీఐ పూర్తి చేసిన యువత ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు భరత్‌కుమార్

దామెర, నవంబర్ 7 : మండలంలోని పులుకుర్తికి చెందిన విద్యార్థి దండు భరత్‌కుమార్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జేఎన్ఎస్‌లో జరిగిన పోటీల్లో అండర్-14 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచగా సెలక్టర్లు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్‌ను హెచ్ఎం బానోత్ జుమ్మునాయక్, పంచాయతీ కార్యదర్శి హర్షం శ్రీను, హరిందర్, మురళీధర్, రాధాకృష్ణచారి, రామకృష్ణ, గోవిందు ఆనంద్, పీఈటీ జట్టి రాజేశ్వర్ అభినందించారు.

సబ్ సెంటర్ తనిఖీ

ఆత్మకూరు, నవంబర్ 7: మండలంలోని పెద్దాపురం సబ్ సెంటర్‌ను గురువారం రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ వినయ్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. త్వరలోనే పెద్దాపురం సబ్ సెంటర్‌ను జాతీయ నాణ్యతా ప్రమాణాల టీమ్ పరిశీలిస్తుందని తెలిపారు. ఆయన వెంట నాణ్యతా ప్రమాణాల మేనేజర్ సాగర్, డాక్టర్లు స్పందన, పుష్పలీల, ఏఎన్ఎంలు రాజమ్మ, లక్ష్మి, ఆశకార్యకర్తలు ఉన్నారు.

రైతులను పట్టించుకోని రేవంత్ సర్కార్

- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే టీ రాజయ్య

కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలిస్తున్న రాజయ్య

ధర్మసాగర్, నవంబర్ 7 : రైతులను రేవంత్‌రెడ్డి సర్కార్ పట్టించుకోవడం లేదని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదన్నారు. సర్కారు పట్టించుకోకపోవడంతో రైతులు దళారులకు ధాన్యం విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఐకేపీ సెంటర్లకు ఇప్పటి వరకు ఒక్క సైసా కూడా ఇవ్వలేదన్నారు. దీంతో సెంటర్ నిర్వాహకులు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో వడ్లు అమ్మిన ఏ ఒక్క రైతుకు కూడా పైసలు పడలేదన్నారు. రైతుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి వారిని పట్టించుకోకుండా మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి, గెలిచిన తర్వాత కేవలం సన్న రకం వడ్లకే బోనస్ ఇస్తామనడం మోసం చేయడమేనన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతుల బాధలు పట్టించుకునే సమయం కూడా లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సెంటర్లకు తీసుకొచ్చే రైతుల ధాన్యాన్ని కాంటాలు పెట్టాలన్నారు. రుణమాఫీపై సీఎం, మంత్రులు పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో రైతుల అగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బొడ్డు ప్రభుదాస్, కర్ర సోమిరెడ్డి, నాయకులు మాధవరెడ్డి, లాల్, జూబేదా, రాజమణి, రాజిరెడ్డి, ప్రతాప్, లక్ష్మి, విజయ్, రమేశ్, బాలు, సుదర్శన్, విజయ్, రమణాకర్, భరత్ పాల్గొన్నారు.

ప్రజల్లో నమ్మకం పెంచేలా పనిచేయాలి : సీపీ

రికార్డులు పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

శాయంపేట, నవంబర్ 7 : ప్రజలకు నమ్మకాన్ని పెంచేలా పోలీసులు విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. శాయంపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం తనిఖీ చేశారు. తొలిసారి స్టేషన్‌కు వచ్చిన సీపీకి పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలుకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. ముందుగా కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు రిసెప్షన్ కౌంటర్‌ను తనిఖీ చేసి, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలను ఎస్సై ప్రమోద్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిశోర్ కుమార్, సీఐ రంజిత్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవాలు

ఆత్మకూరు, నవంబర్ 7 : మండల కేంద్రంలో పంచకూట పార్వతీదేవి సమేత మహాదేవ స్వామి ఆలయంలో పునః ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. వేద పండితులు శివ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్ఠించే పార్వతీ మాత, గణపతి, కుమారస్వామి, నవగ్రహ విగ్రహాలను గ్రామంలో ఘనంగా ఊరేగించారు. అర్చకులు రవీందర్ శర్మ, శ్రావణ్ శర్మ, శరత్ శర్మ పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముచ్చర్లలో కొనసాగుతున్న ఉత్సవాలు

హసన్‌పర్తి : మండలంలోని ముచ్చర్లలో శ్రీరామ లింగేశ్వర సమేత చౌడేశ్వరి మాత ఆలయ విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకలు రెండో రోజు వైభవంగా సాగాయి. ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బిల్ల శ్రీధర్, వ్యవస్థాపక అధ్యక్షుడు పోలాస శివకుమార్, గౌరవ అధ్యక్షుడు అరె వీరయ్య, ఉపాధ్యక్షుడు కొండుక ప్రదీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అరె రాజేందర్, కార్యదర్శి సంపత్‌కుమార్, కోశాధికారి పోలాస రాజ్‌కుమార్, రవీందర్, సభ్యులు శివ ప్రసాద్, రాజేందర్, ప్రసాద్, సాంబయ్య, వీరేశ లింగం, సుధాకర్, రాజేంద్రప్రసాద్, నాగరాజు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆలయ పనుల పరిశీలన

ఐనవోలు, నవంబర్ 7 : ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయంలో చేపడుతున్న రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ పనులను ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు గురువారం పరిశీలించారు. పాత ఆలయం చిన్నగా ఉండడంతో హైదరాబాద్‌కు చెందిన దాత పర్ష సర్వేశ్వర్ యాదవ్‌రావు రూ.30లక్షలతో నూతన ఆలయం నిర్మిస్తున్నారు. బ్రహ్మోత్సవాల వరకు అందుబాటులోకి వస్తుందని ఈవో తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పరకాల, నవంబర్ 7 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

మడికొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం..

మడికొండ, నవంబర్ 7: మడికొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దర్గా పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి ప్రారంభించారు.కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు దువ్వ శ్రీకాంత్, లింగం నరేందర్‌రెడ్డి, నాయకులు బైరి లింగమూర్తి, కుర్ల మోహన్, ఏఏవో సంధ్యారాణి, నోడల్ ఆఫీసర్ యమున, సీఈవో భూపాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అగ్గి రవీందర్‌కు సన్మానం

కాజీపేట, నవంబర్ 7 : కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన అగ్గి రవీందర్‌ను తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. జేఏసీ నాయకులు చైర్మన్ కొండ్ర నర్సింగరావు, కోకన్వీనర్లు తిరుపతి, శ్రీనుబాబు, భాస్కర్, మహేశ్, సాయిరాజ్, ప్రవీణ్, వైస్ చైర్మన్లు జిట్టా రాజలింగం, రవీందర్, సాగర్, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోకు..

ఐనవోలు, నవంబర్ 7 : 2021 నుంచి ఐనవోలు మండల ఇన్‌చార్జి ఎంఈవోగా పనిచేసిన వెంకటేశ్వర్‌రావుకు ఎంఈవో పులి ఆనందం, జిల్లా హెచ్ఎంల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, విద్యా వారధి జిల్లా అధ్యక్షుడు భీమళ్ల సారయ్య గురువారం శాలువా కప్పి, సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఆనందం మాట్లాడుతూ మూడేళ్లు మండల విద్యాశాఖాధికారిగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీహర్షుడు, వెంకటేశ్వర్‌రావు, సుధాకర్, సీఆర్‌పీ రేవతి, రాజ్‌కుమార్, వసంత పాల్గొన్నారు.

కాజీపేటలో ఒకరి ఆత్మహత్య

కాజీపేట, నవంబర్ 7 : కాజీపేటలో ఓ వ్యక్తి గురువారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విష్ణుపురికి చెందిన కడారి రాజు(40) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వేలేరు, నవంబర్ 7 : మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. గ్రామానికి చెందిన రేన సత్యనారాయణ పలు గ్రామాల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. గురువారం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అతడి వద్ద సుమారు రూ.9,900 విలువ చేసే 5.50క్వింటాళ్ల బియ్యం దొరికట్లు చెప్పారు. బియ్యాన్ని సీజ్ చేసి, అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'పాల కేంద్రంలో అవకతవకలు'

వేలేరు, నవంబర్ 7 : మండలంలోని లోక్యాతండాలో ముల్కనూర్ డెయిరీ పాల కేంద్రంలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామస్తుడు మురావత్ రాజు ఆరోపించాడు. గురువారం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు 15 రోజుల పాల బిల్లు సుమారు రూ.26,749 వచ్చినట్లు పాల కేంద్రం బుక్‌లో ఉండగా కేంద్రం నిర్వాహకులు మాత్రం కేవలం రూ.20,500 మాత్రమే ఇచ్చారన్నారు. దీనిపై కేంద్రం నిర్వాహకురాలు అజ్మీర రేష్మను ప్రశ్నించగా గొడవకు దిగి, నానా బూతులు తిట్టి, తనపై చెప్పు విస